## మినీకథ

# పెంపకం

వి. రామచంద్రరావు

ఆరేళ్ళ క్రితం కొత్తగా పెళ్ళి చేసుకున్న మా వెంకట సుబ్బారావుకి వరసగా ఇద్దరు మగపిడుగులు పుట్టారు. ప్రస్తుతం పెద్దాడికిఅయిదేళ్ళు. రెండోవాడికిమూడేళ్లు. సుబ్బారావుకితీరిక దొరికినప్పుడల్లా అయిద్దరినీకట్టడి చేసిశిక్షగాతెగపెంచుతూవుంటాడు. ఏ కొంచెం అల్లరిచేసినట్టున్నాసరే గంటలు గంటలు వుపన్యాసాలిచ్చి వాళ్ళకి అల్లరంటే విరక్తిపుట్టేవరకు ఒదలడు.

ఓసారి తను చెప్పినట్టు వినడంలేదని పిల్లలిద్దరితోనూ మాట్లాడ్డం మానేశాడు. తన ప్రేమకోసం తహతహలాడి వాళ్ళు అల్లరి మానేసి తమతో మాట్లాడమని తనని ప్రాధేయపడాలని సుబ్బారావభిప్రాయం.

అయితే వాళ్ళ పెద్దాడు ఒక ఆదివారం మధ్యాహ్నం వాడి గర్ల్‌ఫ్రెండుతో ఆడుకుంటూ— "మా నాన్న మాతో మాట్లాడ్డం లేదు. మాకెంత బావుందో" అని లొట్టలేసుకుంటూ చెప్పటం విన్న సుబ్బారావుకి మతిపోయింది.

ఎవరింటికయినా వెళ్ళగానే వాళ్ళని అది పెట్టండి, ఇది పెట్టండి అని పేంచుకు తింటున్నారని సీరియస్సయిపోయిన సుబ్బారావు ఫ్రెండ్స్ ఇళ్ళకి వెళ్ళడం దాదాపు మానుకున్నాడు.

ఈమధ్య—ఇంటికెవరయినా కొత్తవాళ్ళు రావడం ఆలస్యం, పిల్లలిద్దరూ వాళ్ళని చుట్టేసి "మాకేం దెచ్చారు? తింటానికి మాకేం దెచ్చారు?" అంటూ వాళ్ళ చేతుల్లో సంచులు వూడలాక్కుని తనిఖీ చెయ్యడం రివాజయిపోయింది. దాంతో సీరియస్సున్నరయిపోయిన సుబ్బారావు ఒక సాయంత్రం వాళ్ళిద్దరినీ అందిపుచ్చుకుని వుమ్మడిగా గంటన్నర ప్రయివేటుచెప్పాడు.

ఇంటికొచ్చినవాళ్ళని అలా అడక్కూడదనీ- వాళ్ళంతట వాళ్ళే ఏమన్నా పెడితేనే తినాలనీ. ఈసారి ఎవరన్నయినా "ఏం దెచ్చారు" అని అడిగినట్టుంటే చంపేస్తానని 'చ'కు ఒత్తిచ్చి మరీ చెప్పాడు-సుబ్బారావు.



ఒక సాయంకాలం నేనూ సుబ్బారావు వాళ్ళింటిదగ్గర కూర్చుని, ఈ మధ్య మరీ దిగజారిపోతున్న సినిమాల లెవెల్ గురించి మధనపడుతుండగా సుబ్బారావు దూరపు బంధువొకాయన ఒచ్చాడు. ఇహ వెళదామని లేచాన్నేను.

అంతవరకూ బజార్లో ఆడుకుంటున్న పిల్లలిద్దరూ ఆయన్ని జూసివరిగెత్తుకొచ్చేసి— "పెడితే తింటాం.... పెడితేనే తింటాం.. పెడితేనే తింటాం...." అంటూ వెర్రి చూపులు చూస్తున్న ఆ ఒచ్చినాయన చుట్టూ గుండ్రాలు తిరగడం మొదలెట్టారు.

అప్పుడు చూడాలి పాలిపోయిన మా వెంకట సుబ్బారావు మొహం!

---

మేఘంలా లేచింది ఎర్రదుమ్ము.

దుమ్ము వెనుక మనుషులు-అస్పష్టంగా. లీలగా, వికృత రూపాలతో ఒక్క క్షణం లోనే దూరమైపోసాగారు. సందులూ-గొందులూ దాటి కమాన్ వద్ద మలుపు తిరిగిన పోలీసు రధం జాతీయ రహదారిపైకొచ్చి వేగాన్ని పుంజుకొంది.

* * *

రెండు గంటలు. తండ్రి తిరిగి వచ్చాడు.

విద్యార్థుల కోలాహలం, వాళ్ళకు కావలా కాస్తూన్న రిజర్వు దళాల హడావుడీ లేవు. పోలీస్ స్టేషన్ బోసి కొడుతోంది. చడీ చప్పుడూ లేని ఆ వాతావరణాన్ని అల్లంత దూరాన్నే పసిగట్టి, పెద్ద పెద్ద అంగలతో బ్యారక్ కేసి నడిచాడు. బ్యారక్ అంతా నిర్మానుష్యంగా నిరాశాజనకంగా ఉంది. లోపల గోడచుట్టూ పోలీసులు యూనిఫారాలు దాచుకొనే చెక్క-పెట్టెలున్నాయి— శవపేటికల్లా. విద్యార్థులు గోడవారకు పెట్టుకొన్న ఎయిర్ బ్యాగ్స్, తదితర సామానులు లేవు. గోడ మేకులకు తగిలించిన గోదు మరంగు పొడుగులాగు. లెక్చరర్ లాల్చీలు లేవు.

ఆయన గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. మూతి ప్రక్కనుండి జివ్వుమంటూన్న నరాల ఉద్రిక్తత చెవుల్లోకి దూసుకుపోయింది. శరీరమంతా చిరుచెమటలు పోశాయి. ఆ షాక్ నుంచి తేరుకోటానికి రెండు నిముషాలు పట్టింది. గుండె చేతితోపట్టుకొని నొప్పి తగ్గేవరకూ కిటికీలో కూర్చుని మళ్ళీ పరికించి చూశాడు.

విద్యార్థులే కాదు....నల్లకంబళ్ళతో చుట్టబడిన పోలీసుల పక్క-చుట్టలు కూడా లేవు.

లాకప్‌రూమ్‌కేసి చూశాడు.అందులో నేరస్థులు పొడినేలపై పడుకొని ముసుగ తీసికొని నిద్రపోతున్నారు. ఇన్‌స్పెక్టర్ గదిలో కుర్చీ ఖాళీగా వుంది.

వరండాలో సెంట్రీ నిలబడి ఉన్నాడు-కంచు విగ్రహంలా.

"ఈళ్ళను.... ఈ కాలేజీ పిల్లగాళ్ళను ఎటు తీసుకొని పోయిన్రు?".... అడిగాడు బ్యారక్ వేపు వేలు చూపుతూ.

"నాకేం ఎరిక? నేనిప్పుడే డ్యూటీలో కెక్కినా. పొద్దుగాల సెంట్రీ డ్యూటీ చేసిన వాళ్ళ కెరుక....గటుపోయి ఆమీన్‌సాబ్‌ను కనుక్కోండి....ఆయన కూడా ఇప్పుడే పోయిండు".... క్వార్టర్స్‌వైపు వేలుచూపించాడు.

ఇన్‌స్పెక్టర్ ఇంటివద్దకెళ్ళి అడగటానికి కొద్దిసేపు తటపటాయించాడు. "ఇక్కడికెందుకొచ్చావని కసురుకుంటాడేమోనని కొద్దిగా భయపడ్డాడు. 'తిడితే తిట్టాడులే' మ్మని మళ్ళీ గుండె నిబ్బరం చేసుకొని క్వార్టర్స్ వైపు కాళ్ళు కదిపాడు.

తలుపులు వేసి ఉన్నాయి. తలుపు తట్టకుండా "ఆమీన్ సాబ్, ఆమీన్ సాబ్"